# రేపటి కల

## చిన్నకోట సుశీలాదేవి

సాయంత్రం అయిదు గంటల సమయం! ఆఫీసులు, కాలేజీలు వదలడం వలన రోడ్లన్నీ జనంతో సందడిగా వున్నాయి

పాండురంగ బస్సు స్టాపు దగ్గర నిలబడి వున్నాడు! అతడి దృష్టంతా అక్కడ ఏర్పడిన పెద్ద క్యూ మీద, రాబోయే బస్సు మీద వుంది! బస్సు రాగానే ఇంత 'క్యూ' చెదిరిపోతుంది! తోపులాటలు – గుద్దులాటలు ప్రారంభ మవుతాయి ఆ గోడవలో తన పని పూర్తి చేసుకోవచ్చు' అనుకున్నాడు!

కానీ ఆ ఆలోచన వచ్చిన మరుక్షణమే అతని మనస్సు గజ గజా వణికి పోయింది! నిజంగా తను ఆ పని చెయ్యగలడా? అనుకుంటూ పాండురంగ చిన్నగా నిట్టూర్చాడు.

తను ఇటువంటి స్థితికి దిగజారతాడని కలలో కూడా అనుకోలేదు తను ఎంతో పెద్ద వుద్యోగం చేసి మరెంతో గొప్పవాడవుతాడనుకున్నాడు!

తన రిజల్టు వచ్చిన రోజున – పేపరు పుచ్చుకుని వుత్సాహంగా ఇంట్లోకి పరిగెట్టుకు వచ్చాడు

"అమ్మా! నేను బి. ఎ ఫస్టు క్లాసులో పాసయ్యాను" అని చెప్పాడు గర్వంగా

అమ్మ తనని దగ్గరకు తీసుకుని – "నాకు తెలుసురా రంగడూ! నువ్వు పాసవుతావని ఆ పాండు రంగడు నీ కెప్పుడూ అన్యాయం చెయ్యడు! అంతా ఆ దేవుని దయ!" అంది ఆనందంగా

"అదేమిటమ్మా! కష్టపడి చదివాను! పాసయ్యాను! మధ్యలో ఆ దేవుడేం చేశాడు!"

"అలా అనకురా తండ్రీ! నేను ఆ పాండు రంగడి దర్శించి వచ్చాక నువ్వు పుట్టావురా! అందుకే నీ కా పేరు పెట్టుకున్నాను ఆ పాండు రంగడే నిన్ను గొప్పవాడిని చేస్తాడురా"

అమ్మ పిచ్చి నమ్మకానికి తను నవ్వుకున్నాడు

బి ఎ పాసయ్యానన్న ఆనందం తనకి ఒక్క సంవత్సరం కంటె ఎక్కువ నిలవలేదు ఉద్యోగ ప్రయత్నంలో తగిలిన ఎదురు దెబ్బలు తన గర్వాన్ని అణిచాయి తన ఆనందాన్ని హరించాయి!

రోజులు నిస్సారంగా గడుస్తున్నాయి తన తర్వాతి పిల్లలు ఎదుగుతున్నారు అవసరాలు ఎక్కువవుతున్నాయి నాన్న నాన్న సంపాదన సరిపోవడం లేదు తను పొందబోయే వుద్యోగం మీద ఆయనకి ఆశ ఆ ఆశ ఆకాశంలో చుక్కలా మెరిపిస్తోంది. ఇక తనకు వుద్యోగం దొరకదేమోనన్న దిగులు పర్వత శిఖరంలా పెరిగి పోతోంది!

"దిగులు పడకురా తండ్రీ! ఆ పాండు రంగడే నీకు ఆఫీసరు వుద్యోగం వచ్చేలా చేస్తాడు. అప్పుడిక మన కష్టాలన్నీ తీరతాయిరా!" అంటూ ఓదార్చేది!

తను విషాదంగా నవ్వుకునేవాడు.

"అమ్మా! నీ నమ్మకం ఫలించి నాకు మంచి వుద్యోగం వస్తే నీ కోరికలన్నీ తీరుస్తానమ్మా!" అనుకున్నాడు

అయితే ... తనకు వుద్యోగం రాలేదు! అమ్మ కోరికలు తీరలేదు! కానీ . . అమ్మకు పెద్ద జబ్బు చేసింది! ఇంట్లో బియ్యానికే డబ్బుల్లేకపోతే ఇక మందు లెక్కడనుండి వస్తాయి?

అమ్మ మంచానికి అంటుకుపోయింది! అస్తి పంజరంలా వున్న అమ్మని చూస్తోంటే తనకు దుఃఖం ముంచుకు వచ్చేది ! అమ్మ మంచం వెనకాలనున్న పాండురంగడి పటాన్ని సిగా తిట్టేవాడు

ఎవరెంత బాధ పడినా – ఏడ్చినా – అమ్మ అనారోగ్యం మాత్రం రోజు రోజుకీ ఎక్కువయిపోతోంది.

ఈ రోజు కూడా తను నిద్ర లేవగానే అమ్మ దగ్గరికి వెళ్ళి మెల్లగా పిలిచాడు. కానీ అమ్మ కళ్ళు తెరవలేదు!


తనకు భయం వేసింది!

"నాన్నా!" అని అరిచాడు!

ఇంట్లో అందరూ పరిగెట్టుకు వచ్చి అమ్మ మంచం చుట్టూ చేరారు. అమ్మ తీరు తనకు భయాన్ని కలిగించింది. తను ప్రక్క వీధిలో వున్న డాక్టరు దగ్గర కెళ్ళి ఆయన కాళ్ళమీద పడి బ్రతిమిమలాడి తీస్కొచ్చాడు.

ఆయన అమ్మని పరీక్షించి మందులు వ్రాసిచ్చాడు "ఈ ఇంజక్షన్లు తక్షణం కొనండి! గంట కొకటి ఇవ్వాలి!"

"ఎంతవు దంటారు" నాన్న మెల్లగా అడిగాడు.



"దేవుడూ! నీకు దయ లేదు చలిని, అనారోగ్యాన్ని లెక్క చెయ్యకుండా తెల్లవారు జామునే లేచి అమ్మ చన్నీళ్ళ స్నానం చేసేది గంటలు గంటలు నీకు పూజ చేసేది. నీకు నైవేద్యం పెట్టకుండా అన్నం తినేది కాదు నీ పేరు చెప్పుకుని ఉపవాసాలు వుంది! నువ్వేదో ఉద్ధరిస్తావనే భ్రమలో వుంది. అటువంటి అమ్మకు మంచి బహుమానం ఇచ్చావు. నువ్వు చాలా గొప్పవాడివి."

"వంద రూపాయ లుండొచ్చు."

"వందా!" కళ్ళు తేలేశారు నాన్న.

"రాత్రిలోపు కనీసం ఒక్క ఇంజక్షనన్నా ఇవ్వాలి! లేకపోతే ప్రమాదం!" అని చెప్పి డాక్టరు వెళ్ళిపోయాడు.

ఆ చివరి మాట తన గుండెలో డైనమైటుని పేల్చింది!

రాత్రి లోపు కనీసం ఒక్క ఇంజక్షనయినా ఇవ్వాలి. లేకపోతే ప్రమాదం – అంటే అమ్మ తనకిక దక్కదేమో!" తను నిలువునా వణికి పోయాడు కళ్లల్లో నీళ్ళు తిరిగి చెంపల మీదికి జారాయి

'అమ్మ' ఆ రెండక్షరాలు నింపుకున్న అపురూపమైన మాధుర్యం, అనురాగం తనిక కోల్పోతాడా!

"నాయనా! పాండురంగడూ" అంటూ తన నెవరు పిలుస్తారు?

"దిగులు పడకురా తండ్రీ! నువ్వు గొప్ప వాడి వవుతావు నీకు ఆఫీసరు వుద్యోగం వస్తుంది!" అని ఇక తనని ఎవరు ఓదారుస్తారు?

"నాయనా! అన్నం సరిగ్గా తినడం లేదే!" అంటూ తన వంతు కూడా పెట్టి కడుపు మాడ్చుకునే అమ్మ..

"బాబూ! ఇవి అమ్మి ఆ డబ్బుతో పరీక్ష ఫీజు కట్టరా" అంటూ తన మెడలో పసుపు కొమ్ము కట్టుకున్న అమ్మ .

ఇక కనబడదా అ అమృత హృదయిని ప్రేమ స్వరూపిణి తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోతుందా! అలా జరక్కూడదు అమ్మని బ్రతికించుకోవాలి! తన ప్రాణాలిచ్చి అయినా బ్రతికించుకోవాలి"

"నాన్నా! ఎలా!" అనడిగాడు తండ్రిని

"డబ్బుకోసం ప్రయత్నిద్దాం రా!"

ఆ క్షణం నుండీ ఇద్దరూ ప్రయత్నిస్తూనే వున్నారు! కానీ దొరకలేదు సూర్యుడు పశ్చిమాద్రి వేపు వేగంగా వెళ్ళిపోతున్నాడు


డాక్టరు చెపిన విషయం క్షణం క్షణం మనసులో మెదిలి భయపెడుతోంది"

"అమ్మా! నవ మాసాలు మోసి నన్ను కన్నావు ఎన్నో కష్ట నిష్ఠూరాల కోర్చి పెంచి పెద్ద చేశావు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నావు! కానీ అమ్మా! నీకు జబ్బు చేస్తే కనీసం మందిప్పించుకోలేని స్థితిలో వున్నాను నేనేం చెయ్యను!"

మూగగా రోదించింది తన మనసు ఆ తర్వాత తన స్నేహితుల నందరినీ అడిగాడు డబ్బు లేదన్నారు చివరికి తన రక్తాన్నయినా అమ్ముకోడానికి సిద్ధపడ్డాడు! దానికీ పనికి రావన్నారు

ఇక . ఆలోచించి చివరికీ నిర్ణయానికి వచ్చాడు ! ఇది తప్ప తన కిక వేరే అవకాశం లేదని తెలుసుకుని ఆపని కోసం బస్సు స్టాప్ సరయిన ప్రదేశమనుకుని వచ్చాడు!

కానీ ఇంకా బస్సు రాలేదు!



న్యూ పెయగుతోంది

బస్సు వచ్చినా తనా ధైర్యం చెయ్యగలడా! మనసులో ఏదో బెరుకు – భయం కలిగాయి

కానీ అంతలో – మంచంలో పడుకున్న తల్లి కళ్ల ముందు కదలాడింది డాక్టరు చెప్పిన మాటలు చెవిలో గింగురుమున్నాయి బెరుకు – భయం పోయాయి.

ఆ స్థానంలో ధైర్యం పట్టుదల నిలిచాయి ఇప్పుడు అతని దృష్టంతా దూరాన వస్తున్న బస్సుమీదే వుంది!

* * *

బస్సు వచ్చింది

దాన్ని చూడగానే 'క్యూ' చెదిరిపోయింది బలా బలాల ప్రదర్శన మొదలయింది

ఆ సందట్లో – హడా వుడిలో పాండురంగ ఆ గుంపులో ప్రవేశించాడు గుండె దడ దడ లాడుతుండగా – శరీరం గజ గజలాడుతుండగా ఒక లాల్చీ జేబులో చెయ్యి పెట్టాడు! చేతి కందిన పర్సుతో బయటికి వచ్చాడు పాండురంగ!

పర్సు జేబులో పెట్టుకో బో తుండగా "ఎవడో దొంగ నా జేబు కొట్టేశాడు!" అన్న కేక విన్పించింది

పాండు రంగకి గుండె ఝల్లు మంది

జేబులో వున్న పర్సుని గట్టిగా పట్టుకుని అక్కడ నుండి బాణంలా పరిగెట్ట సాగాడు

"అడుగో దొంగ! పట్టుకోండి!" వెనక కేకలు విన్పించాయి

పాండ రంగ కాళ్లని, మనుషుల్ని తప్పించుకుంటూ –సందులు గొందులు దాటుకుంటూ పరిగెడుతున్నాడు చివరికి ఆయాసంతో కాళ్లల్లో సత్తువ పోగా రోడ్డు ప్రక్క నిలబడి చుట్టూ చూశాడు. అంతా నిర్మానుష్యంగా వుంది

'తను పూరి బయటికి వచ్చేసినట్లున్నాడు.' అనుకున్నాడు పాండు రంగ

తన నెవరూ వెంటాడటం లేదన్న విషయం రూఢి పరుచుకుని ఒక చెట్టు క్రింద కూర్చుని అలసట తీర్చుకోసాగాడు! పది నిముషాలు గడిచాయి

జేబులో వున్న పర్సు తీసి చూశాడు. మూడు సరి కొత్త వంద నోట్లు తళ తళ మెరిశాయి.

## రేపటి కల

పాండు రంగ మనస్సు ఆనందంతో నిండి-పోయింది. "ఈ డబ్బుతో తన తల్లిని బ్రతికించు-కోవచ్చు!" అనుకున్నాడు తృప్తిగా!

నెమ్మదిగా అక్కడనుండి లేచి ఊళ్ళోకి నడక సాగించాడు!

'ఇక్కడ నుండి ఇంటికి చేరేసరికి చాలా సేపు పడుతుంది! టాక్సీ కానీ దొరికితే బాగుణ్ను!' అనుకుంటూ చుట్టూ చూశాడు.

కానీ రోడ్డు మీద రిక్షా కూడా లేదు. "ఇక నడక తప్పదు!" అనుకుని గబ గబా నడవ సాగాడు!

అలవాటు లేని నడకలో కాళ్ళు వణికిపోతున్నాయి అసలే ఆకలితో కృశించిన శరీరం – ఈ శ్రమకి మరీ నీరసించి పోతోంది! ఆయాసం – దాహం నిలువునా వూపేస్తున్నాయి కానీ ఆ డబ్బులో ఒక్క పైసా కూడా అనవసరంగా ఖర్చు పెట్టడం అతని కిష్టం లేదు. ఆ డబ్బులోని ప్రతి పైసా తల్లికే వుపయోగ పడాలి' అనుకుంటూ నడక మాని పరిగెట్టడం మొదలెట్టాడు.

పావు గంట తర్వాత ఒక మెడికల్ షాపు ముందు ఆగాడు. రొప్పుతూ జేబులో నుండి డాక్టరు వ్రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ కాగితం పైకి తీశాడు అది చెమటకు తడిసిపోయి వుంది!

దాన్ని సాపు చేసి కొట్టు యజమాని ముందు పెట్టాడు!

ఆ మందులు తీసిచ్చాడతను. పాండు రంగ పర్సులో నుండి కొత్త వంద రూపాయల నోటు అతనికిచ్చాడు

అతడు పాండు రంగ వేపు చూశాడు మాసిపోయి దుమ్ము కొట్టుకుపోయిన బట్టలతో – శుష్కించి నీరసించిన శరీరంతో పిచ్చుక గూడులా వున్న జుట్టుతో చెమటలు కక్కుతూ బిచ్చగాడిలా వున్న ఇతని దగ్గర సరి కొత్త వంద రూపాయల నోటా? నోటునీ – పాండు రంగనీ మార్చి మార్చి చూశాడు!

'కొంప దీసి ఇది దొంగ నోటు కాదు కదా' అనే అనుమానం అతనిలో తలెత్తి క్షణంలో బలపడింది!

"చిల్లర తెప్పిస్తాను కూర్చో" అని పాండు రంగతో చెప్పాడు ఆ తర్వాత షాపులోని కుర్రాడిని పిలిచి – అతడి చెవిలో ఏదో చెప్పాడు! కుర్రాడు బయటికి పరిగెట్టాడు

పది నిముషాల తర్వాత ఇద్దరు పోలీసులు పాండు రంగ ముందు ప్రత్యక్షమయ్యారు

"నువ్వేనా ఆ వ్యక్తివి" అనడిగారు పాండు రంగని

పాండు రంగ తెల్లబోయాడు! "ఏ వ్యక్తి!" అన్నాడు.

"దొంగ నోటు తీసుకొచ్చింది"

"దొంగ నోటా!" విస్తుపోతూ అన్నాడు పాండ రంగ!

"నువ్వు దొంగ నోటు తెచ్చావని ఇతడు ఫిర్యాదు చేశాడు. నువ్వు చెప్పేదేవన్నా వుంటే స్టేషన్‌లో చెప్పుకో! పద!"

పాండు రంగ భయంతో వణికి పోయాడు

"అన్నట్లు నీకెలా వచ్చాయంటే ఏం చెప్పాలి?" అనుకుంటూ వాళ్ల వెంట నడిచాడు.

పోలీస్ స్టేషన్ చేరుకునే సరికి గడియారం ఎనిమిది గంటలు కొట్టింది పాండు రంగ వులిక్కి పడ్డాడు! అప్పుడే ఎనిమి దయింది! వీలైనంత త్వరలో ఇంటికి వెళ్ళి తల్లికి ఇంజక్షనిప్పించాలి! లేకపోతే తను తల్లి లేని అనాథ అవుతాడు' అనుకున్నాడు బాధగా!

కానీ ఎలా వెళ్ళేది?

"ఎస్. ఐ. గారు వచ్చేవరకూ అలాకూర్చో" అంటూ ఒక మూలకి తోశారు పోలీసులు!

దేవుడికోసం తపస్సు చేసే భక్తుడిలా సబ్ ఇనస్పెక్టర్ కోసం క్షణ మొక యుగంలా గడుపుతూ కూర్చున్నాడు పాండు రంగ!

* * *

రాత్రి పది గంటల సమయం!


పాండ రంగ రోడ్డు మీద చక చకా నడుస్తు-న్నాడు! పైన చంద్రుడు సంతోషంతో వొంగి వోతున్న మనిషిలా పక పకా నవ్వుతున్నాడు పాండు రంగ చంద్రుడి వైపు చూస్తూ" ఈ మనుషుల్లో ఇంకా జాలి, దయా – కరుణా వున్నాయి. ఇనస్పెక్టరులాటి వ్యక్తులు వుండబట్టే ఈ లోకం ఇంకా ఇలా నిలిచి వుంది" తను చేసిన నేరం ఒప్పుకుని తన తల్లిని గురించి చెప్పాడు. "బాబూ! నా తల్లి కూడా చిన్నప్పుడు ఇలాగే మందు ల్లేక చనిపోయింది! త్వరగా వెళ్ళి నీ తల్లిని రక్షించుకో" అని చెప్పి వదిలాడు.

అతడెంత మంచివాడు!

పాండు రంగ వుత్సాహంతో గబ గబానడిచాడు అతడు ఇల్లు చేరేసరికి పదిన్న రయింది.

ఇంట్లో ఇంకా లైట్లు వెలుగుతున్నాయి! ఏం జరిగిందో!" అనుకుంటూ మెట్లెక్కి లోపలకు వెళ్ళాడు పాండు రంగ!

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి వినాయకచవితి సాంస్కృతిక ఉత్సవాలలో డాక్టర్ వాసు శిష్యులు ప్రదర్శించిన హిప్నాటిజం వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా వచ్చిన శ్రీ కందర్ప రామచంద్రరావు, శ్రీనివాస మూర్తి, శ్రీ వాకాటి పాండు రంగారావు, శ్రీ పి వేణుగోపాలరెడ్డి, లేడీ హిప్నటిస్టు కుమారి ఉష, హిప్నటిస్టు డాక్టర్ పి ఎస్ రెడ్డిగార్లని చిత్రంలో చూడవచ్చు



హాల్లో తండ్రి – అతని ప్రక్క ఇంకెవరో వ్యక్తి కనిపించారు.

"ఏరా! ఇంత సేపూ ఎక్కడున్నావ్!" తండ్రి అడిగాడు. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పకుండా "అమ్మకి ఎలా వుంది?" అని ఎదురు ప్రశ్న వేశాడు.

"ఇప్పటికి రెండు ఇంజక్షన్లు ఇప్పించాను!" ఇక ఫర్వాలేదు" అన్నాడాయన.

పాండు రంగ ముఖం వెలిగి పోయింది.

"నిజంగానా!" అన్నాడు ఆనందంగా.

"అవున్రా! ఈయన చలపతిరావు అని నా చిన్ననాటి స్నేహితుడు. ప్రొద్దున డబ్బు కోసం ఇతడని అడిగాను. నా పరిస్థితికి జాలి పడి ఇంట్లో వస్తువు తాకట్టు పెట్టి డబ్బు తీసుకొస్తున్నాట్ట. బస్సు ఎక్కేటప్పుడు ఏ వెధవో కొట్టేశాట్ట!"

గతుక్కుమన్నాడు పాండు రంగ.

"ఎక్కడ కొట్టేశారు?"

చలపతిరావు చెప్పాడు.

అదే బస్సు స్టాపు. ఆ డబ్బు కొట్టిన వెధవ తనే....

"ఎంత డబ్బు వుంది!"

"మూడొందలు."

పాండు రంగ జేబులో నుండి పర్సు తీసి చూపాడు.

"ఇదేనా?"

చలపతిరావు గబుక్కున దాని నందుకుని "అవును! ఇదే. ఇది నీకెలా వచ్చింది?" అనడిగాడు.

"మీ పర్సు కొట్టేసిన దొంగ వెధవని నేనే!" అంటూ తలొంచుకున్నాడు పాండు రంగ!

తండ్రి విస్తుపోయాడు.

చలపతిరావు ఆశ్చర్యపడలేదు! కోపగించుకోలేదు! జాలిగా చూశాడు.

"పాండు రంగా! బాధపడకు! నిన్ను నేను అర్థం చేసుకోగలను. ఎంతటివాడయినా పరిస్థితులకు బానిసే కదా! ఇంతకీ ఈ కథకి ముగింపు ఎలా జరిగిందో తెలుసా?"

పాండు రంగ "చెప్పండి" అన్నట్టు చూశాడు.

"నేనూ, మీ నాన్నా కంగారు పడుతూ ఆ డాక్టరు దగ్గరికెళ్ళి జరిగిందంతా చెప్పాం! పాపం ఆయన జాలిపడి అతనే ఇంజక్షన్లు కొని మీ అమ్మకు ఇచ్చాడోయ్! చూశావా! ఆ డాక్టరు ఎంత మంచి-వాడో?"


ఆ మాటలకు – పాండు రంగ మనస్సు ఆనందంతో పులకించింది!

"అవును! ఆయన మంచివాడు! అందరూ మానవత్వమున్న మనుషులే! చలపతిరావు – ఇనస్పెక్టరు – డాక్టరు – అందరూ మంచి మనసున్న మనుషులకు మారు పేర్లు!

"ఓ మనిషీ! నువ్వు తలుచుకుంటే ఎడారిలో మల్లెలు పూయించగలవు! కడలిని కావేరిలా మార్చ-గలవు. మరి నువ్వు అప్పుడప్పుడు రాక్షసుడివి ఎందు కవుతావ్! మనిషీ! నువ్వెప్పుడూ ఇలా మనిషిలా వుండిపోకూడదూ!" అనుకున్నాడు పాండు రంగ ఆశగా! □



# పిల్లలు వారి మానసిక ప్రవృత్తులు



**డాక్టర్ (శ్రీమతి) జయానాగరాజ**
మానసిక వేత్త

"మరేనే. నేనేమో పెద్ద తుపాకీ తీసుకొని మా మామయ్యతో వేట కెళ్ళేను తెలుసా.. అక్కడ అబ్బ... యింత పెద్ద పులి.." అని కళ్ళు చేతులూ తిప్పుతూ తన తోటి పిల్లలకు చెప్పుతున్న నాలుగేళ్ళ చిన్నారి అబద్ధాలాడడం లేదు ఆ వయస్సులో ఏవేవో చెప్పుతారు. తమ అవసరాలను గుర్తించని తల్లి దండ్రులను మోసగించాల్సి వస్తుంది

కొంత మంది తమ పిల్లలకు అధికంగా ధనం యిచ్చి ఏనాడో ఒక నాడు దాని గురించి అడుగు-తారు ఏమి చెప్పాలో తెలియక పిల్లలు అసత్య మాడతారు

చాలా కట్టుదిట్టాలు, నిబంధనలు, ఆచారాలు వున్న యిండ్లలో పెరిగిన పిల్లలు తమ తోటి పిల్లలు అనుభవించే కనీసపు స్వేచ్ఛ, ఆనందం లేక అబద్ధాలు చెప్పి వీటిని అనుభవిస్తారు. తెలిసీ తెలియని పిల్లల చేత అబద్ధమాడించే తల్లి దండ్రులను అనాలా, లేక నిజాన్ని నమ్మలేని సంఘాన్ని అనాలా అనిపిస్తుంది. చిన్న చిన్న నోళ్ళ నుంచి పెద్ద పెద్ద అబద్ధాలు బయటికి వస్తుంటే. చిన్నతనంలో తెలిసో తెలియకో ప్రారంభమైన అల-వాటు వారితోనే పెరిగి సంఘంలో బ్రతుకుదారికో సూత్రంలా, కోర్టులలో దొంగ సాక్షుల్లా.. యింకా యింకా పెరిగి ఒక అంతులేని జాఢ్యంలాగా తయా రవ్వుతుంది... అప్పుడది మారని చెరగని అల-వాటు.: "కాని వారి జాక్షులందు వైవాహికమందు పాణ విత్త మానభంగమందు బొంకవచ్చు...." అని వెనుకటి కెవ్వరో చెప్పారు కాని ఈ సూత్రం గనక అలవరించుకుంటే నోరు విప్పితే అబద్ధాలే ఆడ-వలసి వస్తుంది మరి చేయకూడని పనులకు

## పిల్లలు - అబద్ధాలు

పూహించుకోవడం.. అవి నిజమని నమ్మడం నిజానికి వూహకు తేడా తెలియని వయస్సది.. అందుకే అలా చెప్పుతారు. అంతే కాక తన తోటి వారితో ఘనత వుండాలని తనను ఆట పట్టిస్తున్న పిల్లలకు తన మీద గౌరవంరావాలని కూడా యిలాంటి కల్పితాలు చెప్పుతారు పిల్లలు. మరి అబద్ధాలాడడం ఎలా అలవడుతుంది అంటే మళ్ళా మనం పెద్దలనే అనాలి. "ఒరేయి ఆ గురునాథం వస్తే నాన్న లేడనరా." అనో "లేక అయ్యో పిన్నిగారు కాఫీ పొడి యిప్పుడే నిండుకున్నాయ"నో విన్న పిల్లవాడు, తండ్రి వుండి తన చేత లేదనిపించటం, కాఫీ పొడి డబ్బా నిండా వున్నా లేదనడం. 'ఇది ఎందుకిలా జరుగుతుంది?" అని తెలియక అబద్ధాలు చెప్ప-డానికి అలవాటు పడిపోతాడు.మంచి చెడ్డ, నిజా నిజాలు, తెలుసుకోకుండా కొట్టే తల్లి దండ్రుల దెబ్బల బారి నుండి తప్పించుకోడానికై అభూత-కల్పనలుచేసి అబద్ధమాడతారు మరి కొందరు

చిన్న తపుకే పెద్ద శిక్ష వేసే యింట్లోని పిల్లలైతే, తమ తప్పు వప్పుకోరు చెప్పరుకూడా.. క్లాసులో మంచి మార్కులు రాలేదని కొట్టే తండ్రికి మార్కులు కార్డు రాలేదనో.. యివ్వలేదనో... పరీక్షలే పెట్ట-లేదనో ఏదో ఒక బుకాయింపు చెప్పడం అలవాటు చేసుకుంటారు. శిక్షతప్పించుకుంటారు.

పిల్లలకు తోడివారితో ఏదో కలసి చేయాలని, కొనాలని, తినాలని, వుంటుంది ఆ ఖర్చుకై చేతి డబ్బు లియ్యని నాడు పిల్లలు మాస్టర్‌గారు డబ్బు తెమ్మన్నారనో, ఏదో నోటుబుక్కు కొనాలనో అబద్ధం రూపురేఖలు దిద్ది దానిని సమర్థించడమే "అబ్బే మా వాడు అలాంటివాడు కాదండి. వాడు అబద్ధా-లాడడం ఏమిటి? నోట్లో వేలెడితే కరవలేని అమాయకుడు" అని చాలా మంది తల్లి దండ్రులు పిల్లల అబద్ధాలను మందలించే బదులు సమర్థి-స్తారు. తల్లి దండ్రుల అండ చూచుకొని వాడిక అసత్యాన్నే వల్లిస్తాడు ఆఖరుకు తల్లి దండ్రుల వద్ద కూడా.."నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా" అంటూ. □

